

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

చివరకు అంగన్‌వాడీలపైనా సర్కారు ప్రతాపమా? ఎన్నికల హామీలు అమలు వేయమంటే.. వేధింపులు, కక్షసాధింపులకు దిగడం నియంతృత్వ పోకడకు నిదర్శనం. సమ్మె విచ్ఛిన్నానికి వెచ్చించే సమయాన్ని పరిష్కారానికి వినియోగిస్తే ఫలితం ఉండేది.

- చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


## దేశంలో ఒక కొత్త యుగానికి నాంది

- చంద్రబాబు

2

ఓట్ల నమోదులో తప్పులు చేసిన వారిపై

## చర్యలు తీసుకోవాలి

సీఈవోకు వర్ల రామయ్య డిమాండ్

3

## ఏపీ తుది ఓటర్ జాబితా విడుదల

4

# ఉక్కుపాదం

- అంగన్వాడీల తొలగింపునకు ఉత్తర్వులు
- ఛలో విజయవాడను అడ్డుకునేందుకు ఎక్కడికక్కడ అరెస్టులు
- అర్ధరాత్రివేళ అంగన్వాడీల దీక్షలు భగ్నం
- నిర్బంధాన్ని ఎదిరించి బిఆర్‌టిఎస్ రోడ్డుకు చేరుకున్న అంగన్వాడీలు
- 24న ఏపీ బంద్‌కు పలు సంఘాల పిలుపు

2





## సీఎం అహాన్ని వీడాలి

- చంద్రబాబు

వేధింపులు.. నియంతృత్వ పోకడలకు నిదర్శనం

2



## జగన్‌రెడ్డిది పిరికిపంద చర్య

- కె.అచ్చెన్నాయుడు

2

9

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



సమస్యలు పరిష్కరించమంటూ 42 రోజులుగా సమ్మెకు దిగిన అంగన్‌వాడీలు, హెల్పర్లపై సర్కారు కొరడా ఝుళిపించింది. విధుల్లోకి రానివారిని తొలగించాలని ఆదేశిస్తూ, 80 వేలమందికి టెర్మినేషన్లు సిద్ధం చేసింది.

సంక్షేమం సర్కారని
సొల్లు చెప్పు -వైసీపీ!
నోటికాడ కూడుకొట్టు
-నేరాల్లో మహాపాపి!!

అడగ్గానె ఓట్లేస్తే..
అందలాలు ఎక్కినావు!
జీతాలే అడుగుతుంటె
జైళ్లలోన -కుక్కుతావు!!

దుష్ట రాజకీయమంటె
ఇదే కదా -లీడరూ!
ఏరుదాటి తెప్ప కాల్చు
నీ రూటే.. చౌకబారు!

అయమ్మల బతుకు కూల్చ
పెట్టినావు సంతకం!
తప్పదులే చెల్లించక
కన్నీటికి మూల్యం!!

-మహాదేవ

## తాడేపల్లి ప్యాలేస్‌లో ప్రకంపనలు: నారా లోకేష్

### అంగన్వాడీ చెల్లెమ్మలపై పిచ్చిపాలకుడి ప్రతాపం



అమరావతి, చైతన్యరథం: ఒకవైపు తాను వదిలిన బాణం తిరిగి తనవైపే దూసుకు రావడం, మరోవైపు సొంత పార్టీ ఎమ్మెల్యేల తిరుగుబాటుతో మతిభ్రమించిన జగన్ విచక్షణ కోల్పోయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనకు అంతిమ ఘడియలు సమీపిస్తున్న వేళ ఫ్రస్టేషన్‌తో ఆయన పిచ్చి పీక్ స్టేజికి చేరిందన్నారు. పిచ్చివాడి చేతిలో రాయి అటు,ఇటు తిరిగి తమ న్యాయమైన డిమాండ్ల కోసం 42రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్ వాడీల వైపు మళ్లిందన్నారు. అంగన్వాడీలను ఉద్యోగాల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం నియంతృత్వ పోకడలకు అద్దంపడుతోందన్నారు.

- మిగతా 4లో...



## ప్రభుత్వ వైఖరి సరైంది కాదు: పవన్ కళ్యాణ్

2

## కొలువై ఉన్నాడే..

### అయోధ్యలో అంగరంగ వైభవంగా ప్రాణప్రతిష్ఠ

జగదభిరాముడు శ్రీరాముడే.. రఘుకులసోముడు ఆ రాముడే.. అంటూ భూమండలం మొత్తం భక్తి సంకీర్తనలో మునిగిన వేళ.. పశు పక్ష్యాదులు, చెట్లు చేమలు, నదీనదాలు.. మొత్తంగా ప్రకృతి పారవశ్యంతో రామనామంలో సంలీనమైన వేళ.. అయోధ్యలో బాలరాముడు కొలువుదీరాడు. రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగింది. అభిజిత్ లగ్నంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన మహోన్నత ఘట్టాన్ని వీక్షించి భక్తజనం పులకించిపోయింది.

5



## ఉమ్మడి కర్నూలును నిండాముంచిన జగన్

- పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ గాలికి
- అవుకు రిజర్వాయర్ పూర్తిచేస్తానన్న హామీ ఏమైంది?




3

జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 20

చైతన్యరథం

# ఉమ్మడి కర్నూలును నిండాముంచిన జగన్

**• పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ గాలికి • అవుకు రిజర్వాయర్ పూర్తిచేస్తానన్న హామీ ఏమైంది?**

## జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 20

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాకు పలు రకాల హామీలిచ్చిన జగన్...ఎన్నికల ఏరుదాటాక తెప్ప తగలేసిన చందంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి కర్నూలుకు జిల్లాకు 21హామీలిచ్చిన జగన్... అందులో ఒక్కటి కూడా అమలు చేయకుండా నిలువునా మోసం చేశారు. జగన్ అండ్ కో అడ్డగోలు దోపిడీపై తప్ప అభివృద్ధిపై దృష్టిసారించిన దాఖలాలులేవు. పాపపు సంపాదన కోసం బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వలకొండను ఇష్టారాజ్యంగా తవ్వేశారు. నాపరాయి పరిశ్రమను ఆదుకుంటానని జగన్ చెప్పగా... ఎటువంటి వెసలుబాటు కల్పించకపోగా, జె-ట్యాక్స్ కోసం అధికారపార్టీ పెద్దల నుంచి వేధింపులు పెరిగిపోయాయి. హంద్రీనీవా నీళ్లు తెచ్చి డోన్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానన్న హామీని పట్టించుకోలేదు. అవుకు రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తామన్న హామీని గాలికొదిలేశారు. బనగానపల్లెలోని పలగోడు, రామకృష్ణాపురం,ఏనగొండ్ల, ఎర్రగుడి, వీరాపురం ఫారెస్ట్ భూముల్లో మైనింగ్ లేబర్‌కు అనుమతులు ఇస్తామని చెప్పి మోసగించారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో గోరంట్ల వద్ద హంద్రీనీవా నదిపై బ్రిడ్జికి శంకుస్థాపన చేసి, రెండేళ్లలో పూర్తి చేస్తానని పత్తాలేకుండా పోయారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తానని, హంద్రీనీవా నుంచి గాజులదిన్నెకు 3టీఎంసిల నీరు ఇస్తానన్న హామీని పట్టించుకోలేదు. కెసి కెనాల్ ఆధునీకరణతోపాటు ఆదోని నియోజకవర్గానికి ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారు. పత్తికొండ నియోజకవర్గంలో కృష్ణగిరి, పందికోన ప్రాజెక్టు లు పూర్తిచేస్తానని, టమెటా, ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేస్తానని, మామిడికి గిట్టుబాటు ధర కల్పిస్తామని మాటతప్పి మడమతిప్పారు. కనీసం వ్యవసాయపనులకు కూడా నోచుకోని మంత్రాలయం, ఆదోని నియోజకవర్గ పేదలు కూలీ పనుల కోసం వందల కిలోమీటర్లు వలసవెళ్లాల్సిన దుర్గతి పట్టించారు. జగన్మోసపురెడ్డి మాయమాటలతో అడుగడుగునా దగాకు గురైన కర్నూలు ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

### ఉమ్మడి కర్నూలు జిల్లా

| | |
|---|---|
| జగన్ ఇచ్చిన హామీలు | - 21 |
| అమలైనవి | - 0 |
| పాక్షికం | - 0 |
| అమలు కానివి | - 21 |
| అమలు శాతం | - 0% |




| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | *డోన్ నియోజకవర్గం - 22-11-2017* | |
| 1. | నాపరాయి పరిశ్రమకు విద్యుత్ చార్జీలు 3.70కి తగ్గిస్తాం | అమలు కాలేదు |
| 2. | నాపరాయి పరిశ్రమకు సీనరేజ్ చార్జీలు తగ్గిస్తాం | అమలు కాలేదు |
| 3. | నాపరాయి పరిశ్రమల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం | అమలు కాలేదు |
| 4. | డోన్ నియోజకవర్గాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతాం | అమలు కాలేదు |
| 5. | హంద్రీనీవా నీళ్లు తీసుకొచ్చి చెరువుల్ని నింపుతాం | అమలు కాలేదు |
| | *బనగానపల్లె నియోజకవర్గం - 21-09-2017* | |
| 6. | అవుకు రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| 7. | బనగానపల్లెలోని పలగోడు, రామకృష్ణాపురం, ఏనగొండ్ల, ఎర్రగుడి, వీరాపురం ఫారెస్ట్ భూముల్లో మైనింగ్ లేబర్‌కు ఫారెస్ట్ భూముల్లో లీజులకు అనుమతులు ఇస్తాం | అమలు కాలేదు |
| | *కోడుమూరు నియోజకవర్గం - 27-11-2017* | |
| 8. | అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో గోరంట్ల వద్ద హంద్రీనీవా నదిపై బ్రిడ్జికి శంకుస్థాపన చేసి, రెండేళ్లలో పూర్తి చేస్తా | అమలు కాలేదు |
| 9. | కోడుమూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటుతో తాగునీటి సమస్య పరిష్కరిస్తా | అమలు కాలేదు |
| | *నంద్యాల నియోజకవర్గం - 28-11-2017* | |
| 10. | పెరల్స్ బాధితులకు అండగా ఉంటాం | అమలు కాలేదు |
| | *ఎమ్మిగనూరు నియోజకవర్గం - 30.11.2017* | |
| 11. | హంద్రీనీవా నుంచి గాజుల దిన్నెకు 3 టీఎంసీల నీళ్లు | అమలు కాలేదు |
| 12. | జిల్లాలలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేస్తాం | అమలు కాలేదు |
| | *ఆదోని నియోజకవర్గం - 20-11-2017* | |
| 13. | ఆదోనిలో ట్రాఫిక్ సమస్య నివారణ | అమలు కాలేదు |
| 14. | ఆధోని పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం | అమలు కాలేదు |
| 15. | ఆదోనిలో లో లెవల్ కెనాల్ నిర్మాణం చేపడతాం | అమలు కాలేదు |
| 16. | కేసీ కెనాల్ ఆధునీకరణ పనులు చేపడతాం | అమలు కాలేదు |
| 17. | ఆదోనిలో ఈద్గా సమస్యను పరిష్కరిస్తాం | అమలు కాలేదు |
| 18. | హంద్రీ నీవా నుంచి నీళ్లు తెచ్చి గదనాల చెరువులో కలుపుతాం | అమలు కాలేదు |
| | *పత్తికొండ నియోజకర్గం - 03.12.2017* | |
| 19. | కృష్ణగిరి, పందికోన ప్రాజెక్టులు పూర్తి | అమలు కాలేదు |
| 20. | పత్తికొండలో టమెటా, ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్లు | అమలు కాలేదు |
| 21. | మామిడికి గిట్టుబాటు ధర కల్పిస్తాం | అమలు కాలేదు |

# ఓట్ల నమోదులో తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## సీఈవోకు వర్ల రామయ్య డిమాండ్

అమరావతి, చైతన్యరథం: సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా వివిధ రాజకీయ నాయకులతో నిర్వహించిన సమీక్షలో తెలుగుదేశం పార్టీ తరపున పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు ఓట్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలను వెల్లడించారు. తప్పుడు విధానాలు అవలంభిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఓటర్ల జాబితాలో తెలిసి తప్పుడు విధానాలు అవలంభించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసామని వర్ల రామయ్య తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకై యువత కదలి వచ్చి ఓటర్లుగా నమోదు చేసుకొని అరాచక పాలనకు స్వస్తి పలకండని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా వర్ల రామయ్య మాట్లాడుతూ... "చిలకలూరిపేట నుంచి గుంటూరుకు మంత్రి విడదల రజినీని మార్చారు. విజయవాడ వెస్ట్ నుంచి సెంట్రల్‌కు మాజీ మంత్రి వెల్లంపల్లిని, వేమూరు నుంచి సంతనూతలపాడుకి మంత్రి మేరుగను, మంత్రి సురేష్ ను ఎర్రగొండపాలెం నుంచి కొండేపికి ఇలా ఒక చోట నుంచి ఇంకోచోటకి జగన్ రెడ్డి ఇన్‌ఛార్జులను బదిలీ చేశాడు. చిలకలూరిపేటలో ఉన్న ఓటర్లను గుంటూరుకు, విజయవాడ వెస్ట్ అనుకూల ఓటర్లను సెంట్రల్‌కు, వేమూరు ఓటర్లను సంతనూతలపాడుకు మార్చుకోవాలని ప్రయత్నాలు చెస్తున్నారు. ఇప్పటికే ఓట్ల మార్పిడికై సంబంధిత అధికారులకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చెసినట్లుగా తెలిసింది. ఇవి అన్నీ దొంగ ఓట్ల ప్రక్రియలో భాగం. తప్పుడు విధానాలు, దొడ్డి దారుల్లో ఎన్నికలకు వెళ్లాలని వైసీపీ ప్రయత్నిస్తుంది. కింది స్థాయి అధికారులందరికీ చెప్తున్నాం...తప్పుడు విధానాలకు మీరు బాధ్యులవ్వకండి. మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పారు కదా అని తప్పుడు విధానాల్లో ఓట్లు నమోదు చేస్తే కలెక్టర్ గిరీషాకు పట్టిన గతే మీకు పడుతుంది. 81 రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం రాబోతుంది. తప్పు చేసిన అధికారులను వదిలే ప్రసక్తే లేదు. గజిటెట్ ఆఫీసర్‌గా సంతకం పెట్టే హక్కు లేని ఒక ఎలక్ట్రిసిటీ ఆఫీసర్ ఇంటర్ మీడియట్ చదివిన వ్యక్తి కూడా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాడు. అతన్ని పట్టుకొని వెంటనే అతనిపై చర్యలు తీసుకోండని డిమాండ్ చేసాం. తప్పుడు ఓట్ల రిజిస్ట్రషన్‌పై విజయవాడ మున్సిపల్ కమీషర్‌కు చెప్తే అతను సీరియస్‌గా తీసుకోలేదు.

పూర్తి పారదర్శకత కల్గిన క్లీన్ ఓటర్ లిస్ట్‌తో ఎన్నికలకు వెళ్లాలి. ఇంకా ఓటర్ల జాబితాలో అవకతవకలున్నాయి. 50, 100, 1500 మంది ఓటర్లు ఉన్న ఇళ్లులున్నాయి. భారతదేశంలో 1500 ఓట్లు ఉన్న కుటుంబమే లేదు. ఓటర్ల జాబితాలో ఇంకా దొంగ ఓట్లున్నాయని ఎన్నికల కమీషనర్ ఒప్పుకున్నారు. యుద్ధప్రాతిపదికన దొంగ ఓట్లను



తొలిగించి, వాటికి కారణమైన వారపై కూడా చర్యలు తీసుకోవాలని మరోసారి ఫిర్యాదు చేసాం. కలెక్టర్ గిరీషా మీదే కాదు తప్పు చేసిన ఐఏఎస్, ఐపీఎస్‌ల మీద కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

ఓటర్లందరికీ నా విజ్ఞప్తి.. తప్పుడు విధానాలు అవలంభించే అవినీతి, అరాచక ప్రభుత్వానికి స్వస్తి పలికి, మన గురించి ఆలోచించి చిత్తశుద్ధితో పని చేసే, ప్రజా సంక్షేమాన్ని ఆలోచించే ప్రభుత్వాన్ని ఎన్నుకోండి. రాష్ట్రంలో మొత్తం 4,08,07,256 ఓటర్లు ఉన్నారు. అందులో 2,00,74,322 పురుషులు, 2,07,29,452 స్త్రీలు ఉన్నారు. యువ ఓటర్ల సంఖ్య తక్కువగా ఉంది. రాష్ట్ర యువతకు కూడా నేను విజ్ఞప్తి చూస్తున్నాను... గౌరవ బాధ్యత కలిగిన పౌరులుగా యువత కదలి రావాలి. ఓటర్ల నమోదుకు ఇంకా గడువు ఉంది గనుక ఓటు హక్కు పొందేందుకు అర్హత గలవారు త్వరగా నమోదు చేసుకోవాలి. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదై ఓటు అనే ఆయుధంతో ఈ అరాచక, అవినీతి పరిపాలను తిరిమికొట్టి చంద్రబాబు గారి ప్రజాస్వామ్య పరిపాలనకు స్వాగతం పలకాలి" అని వర్ల రామయ్య కోరారు.

# కోడికత్తి శ్రీను బెయిల్‌పై అత్యవసర విచారణకు పిటీషన్

## నేడు విచారణకు హైకోర్ట్ అనుమతి

అమరావతి, చైతన్యరథం: కోడికత్తి శ్రీను బెయిల్ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కోడికత్తి శ్రీను తరుపున సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది పాలేటి మహేష్ పిటిషన్ దాఖలు చేశారు. గత ఐదురోజుల నుంచి జరిగిన పరిణామాలను కోర్టుకు వివరించారు. ఐదు సంవత్సరాల నుంచి బెయిల్ లేకుండా జైలులో శ్రీను మగ్గుతున్నారని కోర్టు దృష్టికి న్యాయవాది తీసుకొచ్చారు. సీఎం జగన్ వచ్చి కోర్టులో సాక్ష్యం చెప్పాలని శ్రీనివాస్ తల్లి, సోదరుడు నిరవధిక దీక్షలను కూడా కోర్టు ముందుకు తీసుకొచ్చారు. న్యాయవాది పాలేటి మహేష్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. మంగళవారం జస్టిస్ దుర్గా ప్రసాద్ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్‌పోర్టులో జగన్ మోహన్‌రెడ్డికి కోడికత్తితో శ్రీను చిన్న గాయం చేశాడు. జగన్‌రెడ్డికి సానుభూతి వచ్చి ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచేందుకే తాను చిన్నపాటి దాడి చేసినట్లు కోడికత్తి శ్రీను ఆ తర్వాత ప్రకటించారు. సంఘటన జరిగినప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున తమకు న్యాయం జరగదని. సిబిఐ విచారణ కావాలని జగన్‌రెడ్డి కోరాడు. ఆయన కోరిక మేరకు సిబీఐ ఘటనపై విచారణ చేపట్టి పూర్తిస్థాయి రిపోర్ట్ కూడా సమర్పించింది. ఈ కేసులో ఎఫ్ఐఆర్ కూడా దాఖలు చేశారు. అయితే సిఎం జగన్‌రెడ్డి కోర్టుకొచ్చి సాక్ష్యం చెప్పడం లేదనే కారణంతో శ్రీను ఐదేళ్లుగా జైల్లోనే మగ్గుతున్నారు. ఒకవేళ జగన్ వచ్చి సాక్ష్యం చెప్పినా శ్రీనుకు ఐదేళ్ల కన్నా ఎక్కువ శిక్ష పడదు. వెంటనే కోర్టుకొచ్చి సాక్ష్యం చెప్పాలని కోడికత్తి శ్రీను, అతని కుటుంబసభ్యులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా జగన్‌రెడ్డి పట్టించుకోలేదు. దీంతో శ్రీను జైల్లోనే నిరాహార దీక్ష చేపట్టారు. అతని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే హైకోర్ట్‌లో పిటీషన్ దాఖలైంది. దానిపై మంగళవారం విచారణ జరిపేందుకు హైకోర్టు అంగీకరించింది.

# కొలువై ఉన్నాడే



## అయోధ్యలో అంగరంగ వైభవంగా ప్రాణప్రతిష్ఠ

- మోదీ చేతులమీదుగా మహోన్నత ఘట్టం
- భక్తకోటికి దర్శనమిచ్చిన బాలరాముడు
- 500 ఏళ్లనాటి కల సాకారం..
- లోకమంతా మార్మోగిన రామనామం

అయోధ్య: అయోధ్య వాకిట ఐదువందల ఏళ్ల నాటి కలను సాకారం చేస్తూ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. భక్త జన సందోహ రామ నామ స్మరణ మధ్య రామాలయ ప్రారంభోత్సవం అంబరాన్నంటింది. నవనిర్మిత రామ మందిరంలో నీలమేఘశ్యాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవమైంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన మహోన్నత ఘట్టాన్ని వీక్షించి భక్తజనం తమ అంతరంగంలో ఆత్మారాముడిని ప్రతిష్ఠించుకున్నారు.

సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రాణ ప్రతిష్ఠ క్రతువు మొదలైంది. ప్రధాని మోదీ స్వామి వారికి పట్టువస్త్రాలు, వెండి ఛత్రం సమర్పించారు. బాలరాముడి విగ్రహం వద్ద పూజలుచేశారు. 12.29 నిమిషాలకు అభిజిత్ లగ్నంలో రామ్‌లల్లా పతిష్ఠ మహోత్సవం జరిగింది. స్వామివారికి ప్రధాని మొదటి హారతి సమర్పించారు. అయోధ్య బాల రాముడి దర్శనంతో భారతావని పులకించిపోయింది. ఎడమచేతిలో విల్లు, కుడిచేతిలో బాణంతో స్వర్ణాభరణాలు ధరించి చిరుదరహాసం, ప్రసన్న వదనంతో బాలరాముడు దర్శనమిచ్చాడు.

ప్రాణప్రతిష్ఠ సమయంలో గగనవీధుల నుంచి హెలికాప్టర్లతో ఆలయంపై పూలవర్షం కురిపించాయి. ఈ క్రతువుల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్, యూపీ గవర్నర్ ఆనందిబెన్ పటేల్,యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రాణప్రతిష్ఠకు ముందు పుజాసామగ్రితో ఆలయంలోకి ప్రవేశిస్తోన్న వీడియోను మోదీ షేర్ చేశారు. ఈ దివ్య వేడుకలో భాగమైనందుకు అంతులేని ఆనందంగా ఉందంటూ ఉద్వేగానికి గురయ్యారు.

### అపురూప క్షణాలను వీక్షించిన ప్రముఖులు

మహత్కార్యానికి దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు కలిపి దాదాపు 7వేల మంది విచ్చే శారు. రాజకీయ, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు ప్రాణప్రతిష్ఠ వేడుకను ప్రత్యక్షంగా వీక్షిం చి పులకించారు. తెదేపా అధినేత చంద్రబాబు, సినీ, క్రీడా ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి దంపతులు, రామ్ చరణ్, అమితాబ్ బచ్చన్, విక్కీ కౌశల్, అభిషేక్ బచ్చన్, రణ్బీర్ కపూర్, అలియా భట్, కత్రినా కైఫ్, అనుపమ్ ఖేర్, రాజ్‌కుమార్ హిరానీ, రిషబ్ శెట్టి, సచిన్ తెందూల్కర్, అనిల్ కుంబ్లే, సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్, పారిశ్రామిక వేత్తలు ముఖేశ్ అంబానీ దంపతులు, కుమార మంగళం బిర్లా, అనన్య బిర్లా, అనిల్ అంబానీ, ఆకాశ్, శ్లోకా, ఈశా అంబానీ, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లెడలా రామనామ స్మరణం..

రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. నగరం మొత్తం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఎటు చూసినా రామనామ స్మరణతో మార్మోగింది. నగరమంతా రామ్ లీల, భగవద్గీత కథలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

### త్రేతాయుగంలో ఉన్నట్లుగా ఉంది: ఆదిత్యనాథ్

అంతకుముందు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రసంగించారు. "500 ఏళ్ల కల నెరవేరింది. అనుకున్న చోటే రామాలయం నిర్మించాం. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత అద్భుత ఘట్టం సాకారమైంది. ఈ ఆనందాన్ని నేను మాటల్లో వర్ణించలేను. ఈ క్షణం కోసం దేశమంతా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసింది. ప్రాణప్రతిష్ఠతో దేశమంతా రామమయంగా మారింది. త్రేతాయుగంలో ఉన్నట్లుగా అనిపిస్తోంది. అయోధ్య ప్రపంచ సాంస్కృతిక రాజధానిగా వర్ధిల్లుతుంది. మోదీ దూరదృష్టి, అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైంది. అయోధ్యకు పూర్వవైభవం తెచ్చేందుకు రూ. వందల కోట్లు కేటాయించారు. రాముడు మనకు ఓర్పు బోధించారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకను తిలకించిన ఈ తరం ఎంతో అదృష్టవంతులు, బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రామరాజ్యాన్ని సాకారం చేస్తుంది. ఇందులో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు" అని సీఎం ఆనందం వ్యక్తం చేశారు.

### చరణామృతం తాగి.. అనుష్ఠానాన్ని వీడి..

అయోధ్య: అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11రోజులనుంచి ఆయన ఉపవాస నియమాలు పాటిస్తున్న విషయం తెలిసిందే. నేడు కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోదీకి 'చరణామృత్' (పూజ కోసం వినియోగించిన పాలతో చేసిన పానీయం)ను తాగించారు. ప్రత్యేక అనుష్ఠానం పాటించినందుకు అభినందించారు. "రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి. కార్యక్రమానికి ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించే అదృష్టం దేవుడు నాకిచ్చాడు. దీనిని దృష్టిలో పెట్టుకొనే నేటి నుంచి ప్రత్యేక అనుష్ఠానం పాటిస్తున్నా" అని ప్రధాని మోదీ జనవరి 12న ప్రకటించారు. ఇందులోభాగంగా కేవలం దుప్పటి మాత్రమే వేసుకొని నేలపై నిద్రించారు. కొబ్బరినీళ్లు మాత్రమే తాగారు. అనుష్ఠానంలో భాగంగా అనేక నియమాలు పాటించారు.

### ఆహ్వానితులకు ఏడు రకాల ప్రసాదాలు

అయోధ్య: బాలరామ ప్రాణప్రతిష్ఠ వేడుకకు హాజరైన ప్రముఖులకు ఏడు రకాల ప్రసాదాలను అందించనున్నారు. దేశ విదేశాల నుంచి దాదాపు 7వేల మంది ప్రముఖులు ఈ మహత్తర ఘట్టాన్ని వీక్షించేందుకు హాజరయ్యారు. దర్శనానంతరం వారందరికీ ప్రత్యేక ప్రసాదం ఇవ్వాలని శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు నిర్ణయించింది. ఈమేరకు లఖ్ నవూలో 15వేల స్వీట్ బాక్సులను తయారు చేయించింది. కాషాయ రంగులో ఉన్న ఈ బాక్సుపై శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర లోగో ముద్రించారు. ఒక బాక్సులో 7 రకాల ప్రసాదాలు పెట్టి ఆహ్వానితులకు అందజేయనున్నట్లు కమిటీ వెల్లడించింది. ఇందులో నేతితో చేసిన రెండు లడ్డూలు, బెల్లం రేవ డీ, రామదాన చిక్కీ అక్షతలు, కుంకుమ, తులసీదళం, యాలకులతోపాటు రాముడి దీపం ప్రమీద ఉంటాయి. వాటిని ఓ ప్రత్యేక సంచిలో పెట్టి ప్రముఖులకు అందజేయనున్నారు. ఈ పుణ్యకార్యంలో పాల్గొన్న అందరికీ దేశీయ నెయ్యితో వండిన ఆహారాన్ని మహాప్రసాదంగా వడ్డించారు. ఈ వంటకాలను గుజరాత్‌కు చెందిన భారతి గార్వి గుజరాత్ అండ్ సంత్ సేవాసదన్ ఆధ్వర్యంలో 200మంది నిపుణులతో తయారుచేయించారు.



## అయోధ్యకు మన రాముడొచ్చేశాడు

**- ప్రధాని నరేంద్ర మోదీ ఉద్వేగం**

అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మికనగరి అయోధ్యలో సోమవారం మధ్యాహ్నం రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ ఉద్వేగంగా ప్రసంగించారు. 'జై సియా రామ్' అంటూ ప్రసంగాన్ని మొదలుపెట్టి మన రామలల్లా ఇక టెంట్లో ఉండాల్సిన అవసరం లేదు. దివ్యమందిరంలో కొలువుదీరాడన్నారు. 'పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఎన్నో బలిదానాలు, పోరాటాలు, త్యాగాల తర్వాత మన రాముడు మళ్లీ అయోధ్యకు వచ్చాడు. ఈ కార్యం అలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నా. జనవరి 22, 2024 కేవలం తేదీ మాత్రమే కాదు. కొత్త కాల చక్రానికి ప్రతీక. ఈ సమయానికి పరిపూర్ణ దివ్యత్వం ఉంది. కొన్నివందల ఏళ్ల తర్వాత కూడా ప్రజలు గుర్తుంచు కుంటారు. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ రాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలి' అని మోదీ పిలుపునిచ్చారు.

రామాలయ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, చివరకు న్యాయమే గెలిచిందింది. ఇందుకు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. "ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించా. రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించా. ఈ క్షణం దేశ ప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనం. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్థం చేసుకోలేకపోయారు. రామనామం ఈ దేశ ప్రజల కంకణంలో నిండి ఉంది. మన దేశ సంస్కృతి కట్టుబొట్లకు రాముడే మూలం. ఆయన ఆదర్శం, విలువలు, క్రమశిక్షణ మనకు శిరోధార్యం. రాముడు వివాదం కాదు సమాధానం. రాముడే భారత్ ఆధారం. భారత్ విధానం. రాముడే నిత్యం.. నిరం తరం. రాముడే విశ్వం.. విశ్వాత్మ" అని కొనియాడారు.



### ఇవీ దర్శనం, హారతి వేళలు..

అయోధ్య: కోట్లాది మంది భక్తుల కల సాకారమై అయోధ్య భవ్యమందిరంలో బాలరాముడు కొలువు దీరాడు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఈరోజు సామాన్య పౌరులు అయోధ్య దర్శనానికి రావొద్దని కోరారు. మంగళవారం నుంచి బాల రాముడి దర్శన భాగ్యం అందరికీ కలగనుంది. అయోధ్యలో బాలరాముడి దర్శనం, హారతి వేళల వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తమ వెబ్ సైట్లో ప్రకటించింది.

**దర్శన వేళలు :** ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు. **జాగరణ హారతి:** ఉదయం 6.30 గంటలకు(ఒక రోజు ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది). **సంధ్యా హారతి:** రాత్రి 7:30 గంటలకు (అందుబాటును బట్టి అదే రోజు నమోదు చేసుకునే సదుపాయం ఉంది). రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్ కార్డులాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసు కెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు కానీ అవి పరిమితం. ఆన్‌లైన్‌లోనీ, ప్రత్య క్షంగా ఆలయం వద్దకానీ పాస్ తీసుకున్న వాళ్లకే హారతి సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మాత్రమే మినహాయింపు ఉంది.

చైతన్యరథం

# దేశ ఉద్యమాల చరిత్రలో అమరావతి రైతుల ఉద్యమం!

అమరావతిలో రాజధాని ఏర్పాటు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా అంటూ అసెంబ్లీలో ఆనాటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి చేప్పిన సూక్తులకు తిలోదకాలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన ఆరునెలల్లోనే మాటతప్పి, మడమ తిప్పి అమరావతికి మరణ శాసనం రాసారు. అధికారానికి వస్తే అమరావతి సౌభాగ్యాన్ని తుడిచేసి మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని జగన్‌రెడ్డి చెప్పలేదు. ఈ దురాలోచన అధికారం చేపట్టాకే పుట్టుకొచ్చింది.జగన్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే అమరావతి రాజధాని పనులు అర్ధాంతరంగా నిలిపివేసి 2019 డిసెంబర్‌లో అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల వివాదాన్ని తెరపైకి తెచ్చారు. నవ్యాంధ్రా రాజధానిగా అమరావతి రూపు దిద్దుకొనే శుభ తరుణంలో జగన్‌రెడ్డి వాస్తవాలు వక్రీకరించి సంకుచిత వాదనలతో, స్వార్ధ బుద్ధితో, అక్కసుతో, కుల, ప్రాంత బేదాలను సృష్టించి ప్రమాదకర రాజకీయ క్రీడను ఆరంభించి పసలేని, పనికి మాలిన వాదనలతో అమరావతికి రెక్కలు విరిచారు. ప్రతిపక్షనేతగా జగన్ అమరావతిని రాజధానిగా సమ్మతించబట్టే ఆనాడు రైతులు భూములిచ్చారు. రాష్ట్రానికి రాజధాని వస్తుందన్న విశాల దృక్పథం, తద్వారా తమ బతుకులు బాగుపడతాయన్న చిన్న ఆశతో జీవనాధారాలైన మూడు పంటలు పండే పంటపొలాలను ప్రభుత్వానికి అప్పగించారు రైతులు. ప్రజా రాజధాని కోసం తమ ప్రాణప్రద మైన భూముల్నే రైతులు రాసిచ్చేయడం కనీవినీ ఎరుగని త్యాగాన్ని, రైతాంగం ఆశలకు-వారి దయాధర్మమైన భూముల్లో కట్టిన శాసనసభలోనే మరణశాసనం రాసి 2019 డిసెంబర్ 17న జగన్‌రెడ్డి మూడు రాజధానులు ప్రకటించింది జగన్ ప్రభుత్వం. ఆ రోజు నుంచి రాజధాని నిర్మాణానికి ఉచితంగా భూములిచ్చిన రైతులు రోడ్డెక్కారు. అమరావతి రైతుల మహోద్యమం 25-1-2024 నాటికి 1500 రోజులకు చేరనుంది. తెలుగునాట ఇంత శాంతి యుతంగా ఇంతటి సుదీర్ఘకాలం సాగిన పోరాటం మరొకటి లేదు. 1500 రోజులుగా భూమి పోయి, భుక్తి పోయి జీవనోపాధి కోల్పోయి మానసిక క్షోభతో రైతులు వారికి జరిగిన అన్యాయంపై అవిశ్రాంతంగా ఆవేదనతో సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. దేశ ఉద్యమాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది అమరావతి రైతుల ఉద్యమం. రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 290 మంది చనిపోవడం దురదృష్ట కరం.

## పాదయాత్రలో అమరావతి రైతులను త్యాగధనులుగా కీర్తించిన జగన్ రెడ్డి

ఇప్పటికీ వారి భౌతిక, న్యాయ పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు శాంతియుతంగా గాంధేయ మార్గంలో ఉద్యమాన్ని నడిపిస్తున్నారు రైతులు. ఉద్యమానికి సరికొత్త నిర్వచనం చెప్పి ఉద్యమ గతిని మార్చారు. సీమాంధ్ర కలల రాజధాని నిర్మాణానికి ఏకంగా 34వేల ఎకరాలను స్వచ్ఛందంగా రాసిచ్చిన రైతులు కుటుంబాలపై ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పింది. రాజధానికి భూములు ఇచ్చిన రైతులు తమ హక్కుల పరిరక్షణ కోసం ప్రారంభించిన పోరాటంలో పాల్గొన్న మహిళలను అనేక విధాలుగా హింసించారు. వారి వస్త్రధారణ, కట్టుబొట్టుపై వికృత వ్యాఖ్యలు చేసి వారిని మానసిక క్షోభకు గురిచేశారు. అయినా రైతుల మనోధైర్యం సన్నగిల్లలేదు. ఈ ఆందోళనను గుర్తించడానికి, రైతుల ముఖం చూడటానికి కూడా జగన్ ఇష్ట పడలేదు. అయినా రైతులు వెనుకడుగు వేయలేదు.అత్యంత క్రమశిక్షణతో ఉద్యమం నిర్వహించారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం పేరిట అనేక ఆంక్షల మధ్య పాదయాత్ర చేపట్టి ప్రజల మన్ననలు పొందారు రైతులు.మంత్రులు, అధికార పార్టీ నాయకులు వెకిలిగా, పరుష పదజాలంతో మాట్లాడుతూ రైతుల మనస్సులు గాయపరిచేలా ఇష్టాను సారం మాట్లాడారు. రాళ్ళు, చెప్పులు రువ్వుతు మహిళా రైతులు అని కూడా చూడకుండాదళితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. పోలీసులను ప్రయోగించి దమనకాండ చేశారు. రైతులు.రాజధాని ప్రాంతాన్ని పాడుబెట్టి అక్కడ ఉన్న నిర్మాణ సామాగ్రి, ఇనుము, ఇసుక, మట్టి,చివరకు రోడ్లు కూడా తవ్వి బయటకు తరలించారు. రాజధాని రైతుల ఉద్యమం అణచి వేసేందుకు జగన్ రెడ్డి చెయ్యని ప్రయత్నంలేదు. సెక్షన్ 144, సెక్షన్ 30 విధించి రాజధాని ప్రాంత ప్రజలను స్వేచ్ఛగా తిరగనివ్వకుండా నిర్బంధించి, పోలీసులు కవాతులు చేసి భయభ్రాంతులకు గురిచేసారు. రైతులకు కౌళ్లు కూడా సకాలంలో ఇవ్వడం లేదు. వారిని అడుగడుగునా అవమానిస్తూ వారి న్యాయమైన హక్కుల కోసం చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమాన్ని కర్కశంగా అణచి వేసారు.పాదయాత్రలో అమరావతి రైతులను త్యాగధనులు గా కీర్తించిన జగన్ రెడ్డి వారిలో 20 వేల మంది చిన్న, సన్నకారు రైతులే అని జగనే స్వయంగా చెప్పారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక అదే బడుగు రైతాంగం గొంతులను తడిగుడ్డతో కోశారు.

## అమరావతిని ఎడారిగా, శ్మశానంగా అభివర్ణించారు

34 వేల ఎకరాల పైచిలుకు భూములను పైసా ఖర్చు లేకుండా రైతులను మెప్పించి, ఒప్పించి సేకరించిన నాటి చంద్రబాబు ప్రభుత్వం రాజధాని నిర్మాణాలు ప్రారంభించింది. ఫ్లడ్ లైట్ల వెలుగులో వేల మంది కార్మికులు రాజధాని నిర్మాణాల పనులు ప్రారంభం అయ్యాయి. శాసనసభ, హైకోర్టు వంటి భవనాలు పూర్తయ్యాయి. మరెన్నో నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయి. అనుకున్నట్టుగా అమరావతి నిర్మాణం పూర్తయి ఉంటే ఆంధ్రప్రదేశ్‌కు అది ఒక ప్రధాన ఆర్ధిక వనరుగా రాజధాని ఉండేది.కానీ చెట్టు చెడె కాలానికి కుక్క మూతి పిందలు వచ్చినట్లు, అమరావతిని చెడగొట్టడానికి జగన్ అధికారంలోకి వచ్చినట్లు విధి వక్రించి రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మాట మార్చారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాటకు తెర తీశారు. అంతే ముఖ్యమంత్రి వాదనను బలపరుస్తూ మంత్రులు విషం కక్కారు. అమరావతిని ఎడారిగా, శ్మశానంగా అభివర్ణించారు. నీలి మీడియా, బాడుగ మీడియా సహకారంతో అమరావతిని భ్రమరావతిగా, కమ్మరావతిగా చిత్రించారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ ఆడిన నాటకాన్నికొందరు నమ్మి మోసపోయారు. ఎన్నికలకు ముందు నుంచి రాజధాని భూముల వ్యవహారంలో భారీ కుంభకోణం జరిగిందని ప్రచారం చేసిన జగన్ అండ్ కో అధికారంలోకి వచ్చిన తర్వాత అదే పాట పాడుతూ కొంతమందిపై కేసులు కూడా పెట్టారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అన్ని స్థాయిల్లో ఈ కేసులను కొట్టివేయడమే కాకుండా అమరావతిలో కుంభకోణం, లంబకోణం ఏదీ జరగలేదని హైకోర్టు విస్పష్ట మైన తీర్పు ఇచ్చింది.ఆర్ -5జోన్ ను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ఉద్యమిస్తున్న అన్నదాతల పైకి పోలీసులను ఉసిగొల్పింది జగన్ ప్రభుత్వం. పోలీసులు పైశాచికత్వమే ఆదర్శంగా మహిళా రైతుల పై ఏంటీ గొంతు లేస్తుంది?ఎక్కువ మాట్లాడుతున్నావు అంటూ అమరావతి మహిళా రైతులపై వీరంగం వేస్తూ ఎక్కువ మాట్లాడితే డొక్కలు పగులు తాయని పోలీసులు రైతులుపై రంకెలు వేశారు.మూడు పంటలు పండే 34 వేల ఎకరాల భూములను అమరావతి రైతులు స్వచ్ఛందంగా వదులుకొన్నది దెబ్బలు తినడానికా? ఖాకీ బట్టలు వేసుకొని వైసిపి సేవలో పునీతులు అవుతున్న వారితో నానా మాటలు పడటానికా?నిర్దిష్ట అవసరానికి రైతులు ఇచ్చిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించే హక్కు ప్రభుత్వానికి లేదు. రాజధానికి ఉరిపిరి తీసే కుతంత్రంతో ఆఘమేఘాల మీద ఆ-5 జోన్ తెచ్చి తుచ్ఛ రాజకీయంతో అమరావతిని ప్రణాలికను నాశనం చేయాలని చూసారు.అమరావతి రాజధాని అంశంపై అయిదు కోట్ల ప్రజలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దారుణంగా దగా చేసింది. అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన 1500 రోజులుగా భూమి పోయి, భుక్తి పోయి జీవనోపాధి కోల్పోయి మానసిక క్షోభతో రైతులు వారికి జరిగిన అన్యాయంపై అవిశ్రాంతంగా ఆవేదనతో సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు.దేశ ఉద్యమాల చరిత్రలో చిరస్మరణీయంగా రైతుల ఉద్యమం నిలిచిపోతుంది.

# ఎన్టీఆర్ ఎంతోమందికి స్ఫూర్తి

- వైసీపీ ప్రభుత్వంలో మంత్రుల చేతకానితనం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది
- యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది
- గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు




గన్నవరం చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ సి.బి.యన్ ఫోరం వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్ నగరంలోని, యన్.టి.ఆర్ భవన్ నందు నిర్వహించిన మీతో "మీ నాయకుడు" కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు యన్.టి.ఆర్ ప్రతిమకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ యన్.టి.ఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకొచ్చి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని, కేవలం సినిమా హీరోగా మిగిలిపోకుండా రాజకీయాల్లోకి వచ్చి బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను త్రికరణశుద్ధిగా పాటించారని, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం విశేషంగా కృషి చేశారని అందుకే ఆయన ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని అలాగే యన్.టి.ఆర్‌కు తెలుగు భాషపై ఉన్న మమకారంతోనే ఆయన స్థాపించిన పార్టీకి తెలుగుదేశం అని పేరు పెట్టారని తెలుగు ప్రజలు భూమి మీద ఎక్కడ ఉన్న గర్వంగా నేను తెలుగువాడిని అని చెప్పుకొనే స్థాయిలో నిలిపారని ప్రశంసించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గురించి ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, సీట్ల సర్దుబాటు, పదవులకోసం ప్రాకులాడకుండా బేషరతుగా తెలుగుదేశం పార్టీతో పొత్తుకు ముందుకు వచ్చిన విధానాన్ని అభినందించారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ గురించి మాట్లాడుతూ ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని, అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అడుగడుగున ఆయన్ని ఇబ్బంది పెట్టిన పట్టు వదలకుండా పాదయాత్రను కొనసాగించారని ప్రజల కష్టాలను దగ్గరనుంచి చూస్తూ వారికి భరోసా కల్పిస్తూ విశాఖపట్నం వరకు సాగిన నారా లోకేష్ పాదయాత్ర ప్రజల మనసులు గెలుచుకుందని, రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దశ దిశ చూపబోయే నాయకుడు నారా లోకేష్ అని అభివర్ణించారు. ప్రస్తుత వైసీపీ పాలనలో అధికారం వెలగబెడుతున్న మంత్రుల పనితీరును తూర్పారబెట్టారు, వైసీపీ మంత్రులు బూతులు తిట్టడానికి తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో తీవ్రంగా విఫలమయ్యారని, అప్పులుచేసి సంక్షేమ ఫథకాలు ఇస్తే ప్రజలు హర్షించరని దానికి తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఓటమి ఉదాహరణ అని, తెలంగాణ రాష్ట్రంలో దళితబంధు లాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారంటే దానికి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చేసిన అభివృద్ధి కారణమని తెలిపారు. హైదరాబాద్‌లో ఐ.టి ఎక్స్పోర్టులను లక్షల కోట్లకు పెంచిన ఘనత చంద్రబాబుదేనని గుర్తు చేశారు. పోలవరం పూర్తి చేయాలన్నా, నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా జరగాలన్న, పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పగ్గాలు చేపట్టడం తక్షణ అవసరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో నివసిస్తూ కార్యక్రమానికి హాజరైన గన్నవరం నియోజకవర్గ ప్రజలు అడిగిన ప్రశ్నలన్నింటికి సావధానంగా సమాధానాలు, పరిష్కార మార్గాలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సి.బి.యన్ ఫోరం టీంను ప్రత్యేకంగా అభినందించారు.

# కొత్త రిజర్వాయర్లు ఎక్కడో ప్రకాష్ రెడ్డి సమాధానం చెప్పాలి

- వైసీపీ అసమర్థత రైతుల పాలిట శాపంగా మారింది
- మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజం



కనగానపల్లి మండలంలో పుట్టకనుమ రిజర్వాయర్ రద్దు చేయడంతో పాటు.. కొత్త రిజర్వాయర్లను నిర్మించకుండా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రైతు ద్రోహిగా మారారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం పాతపాళ్యం, భానుకోట గ్రామాల్లో ఆమె పర్యటించారు. పాతపాళ్యం గ్రామంలో ఇటీవల మరణించిన పల్లిరూప కళ్యాణి, కురుబ సంగప్ప కుటుంబ సభ్యులను సునీత పరామర్శించారు. అనంతరం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన పార్టీల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మినీ మ్యానిఫెస్టోలోని పథకాల గురించి ఈ సమావేశం సునీత వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఎంతో ఉపయోగకరమైన పథకాల్ని చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, పిల్లల చదువుల కోసం అమ్మకు వందనం, ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం వంటి పథకాల గురించి వివరించారు. అలాగే రైతులకు పెట్టుబడి కోసం ప్రతియేటా 20వేల సాయం అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అర్హత ఉన్నా చాలా మందికి పథకాలు అందడం లేదన్నారు. ఏదో ఒక నిబంధన పేరుతో పేద వారికి కూడా పథకాలు అందడం లేదన్నారు. మరోవైపు కనగానపల్లి మండలంలో రైతుల పరిస్థితి గురించి సునీత ఆవేదన వ్యక్తం చేశారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్టుకి నీరు తీసుకునే క్రమంలో పుట్టకనుమ రిజర్వాయర్ ను తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు. పాతపాళ్యం, భానుకోట గ్రామాలకి మధ్యలో ఈ ప్రాజెక్టు వచ్చి ఉండి ఉంటే ఈ ప్రాంతం సస్యశ్యామలం అయి ఉండేదన్నారు. కానీ టీడీపీ అధికారంలో కోల్పోవడం వైసీపీ అధికారంలోకి రావడంతో ఏకంగా పుట్టకనుమను రద్దు చేశారనన్నారు. పోనీ నిర్మిస్తామన్న కొత్త ప్రాజెక్టులైనా మొదలు పెట్టారా అంటే అది కూడా లేదన్నారు. కనీసం ?ఒక్క అడుగు పని కూడా చేయలేని అసమర్థ ప్రభుత్వం, అసమర్థ ఎమ్మెల్యే ఉన్నారన్నారు. ఈ ప్రాంత రైతులు కచ్చితంగా వైసీపీని, ప్రకాష్ రెడ్డిని క్షమించరన్నారు. నిత్యం మాటలు చెబుతూ, పరిటాల కుటుంబం పై విమర్శలు చేస్తున్న ప్రకాష్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో రైతులే బుద్ధి చెబుతారన్నారు.

# నేటి తరానికి లోకేష్ స్ఫూర్తి, మార్గదర్శి

తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రజానాయకుడుగా రుజువు చేసుకొన్నారు.ఆత్మ సంకల్పంతో లోకేష్ ప్రబల శక్తిగా ఎదిగారు. నవతరం రాజకీయ నాయకులకు ఆయనొక స్ఫూర్తి. ఆయన చేస్తున్న యువగళం ప్రజాగళం మైంది. లోకేష్‌ని అశేష ప్రజలు ప్రజా నాయకుడుగా గుర్తించి అక్కున చేర్చుకొంటున్నారు. అతితక్కువ సమయంలో ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకొన్నారు . ముళ్ళు,రాళ్ళు అవాంతరాలెన్ని ఎదురైనా ముందుకు సాగిపోతారు కొందరు. ప్రపంచం వారి వెంట నడుస్తుంది. అటువంటి మార్గదర్శకుల్లో ముందు వున్న వ్యక్తి,వ్యవస్థ నారా లోకేశ్ రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్ళ,సంక్షోభాలనుఎదోర్కొని వాటినే అవకాశాలుగా మలుచుకొని దార్శక నేతగా ఎదిగిన నారా లోకేశ్ వ్యక్తిత్వం అందరికీ స్ఫూర్తి దాయకం.తన దార్శనికతతో తెలుగుజాతి భవితను తీర్చి దిద్దడమే కాకుండా,సరికొత్త విధానాలతో నవ్యచరిత్రకు నాంది పలికి దేశ రాజకీయాలలో ప్రత్యేక గుర్తింపు పొందారు.విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలునారా లోకేశ్ పుణికి పుచ్చుకొన్నారు.

**226 రోజుల్లో 3132 కి.మీ.లు సాగిన యువగళం పాదయాత్ర**

జగన్మోహన్ రెడ్డి అవినీతి, అరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ చేపట్టిన



గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడిగా రావి రాధాకృష్ణ

యువగళం జైత్రయాత్ర ఈ ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,094 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉద్యోగాల్లేక నిరాశ, నిస్పృహలతో కొట్టు మిట్టాడుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతా భావం, నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ లోకేష్ భరోసాని చ్చారు. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజా చైతన్యంలో సంపూర్ణ విజయం సాధించింది. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70బహిరంగ సభలు, 154 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలనుంచి రాతపూర్వకంగా 4,353 వినతిపత్రాలు అందగా, లక్షలాది ప్రజలు నేరుగా యువనేతను కలుసుకుని తమ కష్టాలు చెప్పుకున్నారు. లోకేష్‌ను కుటుంబసభ్యుడి మాదిరిగా భావించి బాధలు చెప్పుకుంటూ జనం నీరాజనాలు పట్టారు. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మంది ప్రజలు యువనేతతో కనెక్ట్ అయ్యారు. జనగళమే యువగళంగా సాగిన లోకేష్ పాదయాత్ర పాదయాత్ర ప్రజాచైతన్యం సాధించడంలో అంచనాలకు మించి విజయవంతమైంది. అతడే ఒక సైన్యం,అతడే ఒక స్ఫూర్తి. నేటి తరానికి లోకేష్ స్ఫూర్తి, మార్గదర్శి. సరికొత్త లక్ష్యాల తీరాల వెంట ఎగిరే విహంగం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుగుజాతికి అందించిన దార్శనికుడు. జాతి నిర్మాణం వైపు ప్రజల్ని జాగృతం చేసిన నేత. రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్ళు, సంక్షోభాలను ఎదోర్కొని వాటినే అవకాశాలుగా మలుచుకొని దార్శక నేతగా ఎదిగిన లోకేష్ వ్యక్తిత్వం అందరికీ స్ఫూర్తి దాయకం.



తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు. కోటనందురు మండలం, కాకరపల్లి గ్రామంలో వైసీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ బంటుపల్లి వెంకటేశ్వరరావు వారి అనుచరులు పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గాడి రాజుబాబు, టీడీపీ నాయకులు మోతుకూరి వెంకటేష్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి లెక్కల భాస్కర్, చిరంజీవి రాజు, కాకరాపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి శూన్యం

**- మాజీ మంత్రి కోండ్రు**



రాజాం చైతన్యరథం: సీఎం జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కనుమరుగైందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు.ఈ నియంత పాలనలో ఆదాయం పెరగలేదు, యువతకు ఉద్యోగాలు రాలేదు,వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడు,సంక్రాంతి కానుక, క్రిస్ మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు.చెల్లికి న్యాయం చేయలేనివారు.ఇక ప్రజలకేం చేస్తారన్నారు.విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులు,నీతి, నిజాయతీతో రాజకీయాలు చేసే వ్యక్తులు కావాలన్నారు,తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,అయిదేళ్లలో సంక్షేమ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు.80 రోజులపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత పనిచేయాలన్నారు.

టీడీపీ హయాంలో ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదు,కానీ ఈ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచారు,200 యూనిట్లలోపు కరెంట్ ఉచితం అన్నారు కానీ ఇవ్వలేదు. పంట కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని ఎద్దేవా చేశారు. ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తుంది. ఈ వైసీపీ పాలనలో నష్టపోయింది బడుగు, బలహీనవర్గాలే అని. అన్నారు.వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకుంటున్నారు.29 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారు. కబ్జా చేసినవారికే న్యాయం చేసే ప్రభుత్వం ఇది ఇన్ ఘాటుగా వ్యాఖ్యానించారు.భూరక్షణ చట్టం అమల్లోకి వస్తే మీ భూములు గోవిందా.. గోవిందా అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూరక్షణ చట్టం రద్దు చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజానీకం కోరుకుంటుందని కోండ్రు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజాం రూరల్ అధ్యక్షులు సుమల మన్మదరావు, కిమిడి అశోక్ కుమార్, దుప్పల పూడి శ్రీను,వంగా వెంకటరావు, గురవాన నారాయణ రావు, పాలురు రామినాయుడు, కర్నేన మహేష్, బట్న సూర్యనారాయణ, ముగడ శ్రీను వాసరావు, మంగం రమేష్, ధనుంజయ్, చీడి కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ కొత్త రాగం అందుకున్న జగన్మోహన్ రెడ్డి

**పథకాలు, కార్పొరేషన్లు పెట్టాను ఉద్ధరిస్తాను అని ఉదరగొట్టాడు..! కనీసం కుర్చీ లేకుండా చేశాడు**





- ప్రజలు మౌనం వహిస్తే దుర్మార్గులు రాజ్యం ఏలుతారు
- ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును సీఎంగా గెలిపించుకోవాలి
- దేవినేని ఉమామహేశ్వర రావు

గొల్లపూడి చైతన్యరథం: గత ఎన్నికల్లో జగన్‌ను నమ్మి ఓటేస్తే ఆయన గిరిజనుల గొంతు కోశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆరోపించారు. అధికారంలోకి వచ్చినప్పటి ఇప్పటివరకూ బీసీ లకు జగన్ ఒక్క మంచి పని చేశారా? అని ప్రశ్నించారు. సోమవారం రాత్రి గొల్లపూడి దర్గా (కృష్ణ కరకట్ట) వద్ద జయహో బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ కొత్త రాగం జగన్మోహన్ రెడ్డి అందుకున్నాడని అన్నారు. పథకాలు, కార్పొరేషన్లు పెట్టాను ఉద్ధరిస్తాను అని ఉదరగొట్టాడు..! కనీసం కుర్చీ లేకుండా చేశాడనీ, అన్ని వర్గాలను జగన్ మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మౌనం వహిస్తే దుర్మార్గులు రాజ్యం ఏలుతారనీ, ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును సీఎంగా గెలిపించుకోవాలి అని కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆపేశారు.. మంజూరైన నిధులను క్యాన్సిల్ చేశారు అనిఎమ్మెల్యే అనేవాడు కనబడడం లేదు అని విమర్శించారు. టీడీపీ - జనసేన ప్రభుత్వంలో వచ్చే ఐదేళ్లు ఏం చేయబోతున్నాం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఒక వేదికపై తెలియజేస్తారని పేర్కొన్నారు.

పార్లమెంట్ పరిశీలకులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ 5 ఏళ్లలో రాష్ట్రాన్ని 50 ఏళ్లు వెనక్కి నెట్టారని ఆరోపించారు. వైసీపీ పాలనలో నష్టపోని వర్గం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 130 పథకాలు రద్దు చేసి, లక్షా 14 వేల కోట్ల నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కోత కోసి 16,800 పదవులు దూరం చేశారన్నారు. దళితులకు న్యాయం చేసిన పార్టీ టీడీపీనే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి సాధికార నేతలు, నియోజకవర్గ మండల అనుబంధ విభాగ నాయకులు, టిడిపి శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కేశినేని ఫౌండేషన్ అధినేత శివనాధ్ (చిన్ని), పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి వల్లూరు మధు, దర్గా ఫిషర్మెన్ సొసైటీ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వాతపల్లి వెంకటేశ్వరరావు, కుల సంఘ పెద్దలు నడకుదుటి నాగేశ్వరరావు వనమాడి శేఖర్ బాబు బొడ్డు రమేష్, నాంచారయ్య, మాజీ సాధనాల వెంకటేశ్వరమ్మ, నియోజకవర్గ మండల బిసి అనుబంధ విభాగ నేతలు సాధికార సమితి నాయకులు కుల సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దొంగ ఓట్లపై తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ వినూత్న నిరసన



తిరుపతి, చైతన్యరథం: తిరుపతిలోని గాంధీ విగ్రహం వద్ద తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దొంగ ఓటర్ లిస్ట్ పై వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గాంధీజీ గారు మీరు స్వాతంత్రం సంపాదించి పెట్టారు కానీ జగన్మోహన్ రెడ్డి దొంగ ఓట్లతో నింపేశారు అంటూ కళ్ళకు గంతలు కట్టుకొని గాంధీజీ పాదాల చెంత దొంగ ఓట్ల లిస్ట్ ను పెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మౌన దీక్ష చేశారు. గాంధీ తెచ్చిన స్వరాజ్యంలో దొంగ ఓట్ల రాజ్యంగా మార్చాలంటూ నినదించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ.. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లో యదేచ్చగా దొంగ ఓట్లను వైకాపా నాయకులు నమోదు చేసుకున్నారని, ఇప్పుడు కూడా సాధారణ ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే గెలవాలని చూస్తున్నారని, అందులో భాగంగానే యథేచ్ఛగా దొంగ ఓట్లు నమోదు చేసుకున్నారని, ఐఏఎస్ గిరీష మంచి అధికారని, గత ప్రభుత్వంలో అనేక అవార్డులు తీసుకున్నారని, కానీ ఈ ప్రభుత్వంలో పెద్దిరెడ్డి మాటలు విని ఎలా పడితే అలా దొంగ ఓట్లు నమోదు చేయడంతో ఈరోజు సస్పెండ్ అయ్యాడని, అయితే దీని వెనకాల ఎవరున్నారు, ఎవరు నమోదు చేయమన్నారు, ఎవరు నమోదు చేయించారు, ఎవరింట్లో ఈ ప్రక్రియ జరిగింది, దీనికి కారకులు ఎవరు అనేదానిపై ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టాలని కోరారు. భూమన కరుణాకర్ రెడ్డి , భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఈ దొంగ ఓట్ల నమోదు కార్యక్రమం జరిగిందని, అందరికీ తెలుసునని, పార్లమెంటు పరిధిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దగ్గరుండి దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, దీనిపై అనేక పర్యాయాలు జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించిన ఎందుకు ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోలేదని రవి నాయుడు ప్రశ్నించారు.

చైతన్యరథం

# ధర్మవరంలో బీసీలకు స్వాతంత్ర్యం ఎక్కడ...?

- ఐదేళ్లుగా వారిపై దాడులు, నిర్బంధాలు జరుగుతూనే ఉన్నాయి
- ఎమ్మెల్యే కార్పొరేట్ దోపిడీకి అడ్డుకట్ట వేస్తా
- జయహో బీసీ సభలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- ప్రతి బీసీ రోజు గంట పని చేస్తే.. వైసీపీ ఇంటికి వెళ్తుంది.. కందికుంట
- పరిటాల శ్రీరామ్ గెలుపు ఖాయం.. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి
- ముదిగుబ్బ జయహో బీసీ కార్యక్రమానికి భారీ స్పందన



**ధర్మవరం (చైతన్యరథం):** దేశానికి స్వతంత్ర్యం వచ్చి చాలా ఏళ్లు అయితే ధర్మవరం నియోజకవర్గంలో మాత్రం గత ఐదేళ్లుగా బీసీలు స్వాతంత్ర్యం కోల్పోయి బ్రతుకుతున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి తెలుగుదేశం పార్టీ బలాన్ని శ్రీరామ్ చాటారు. ముదిగుబ్బలో సోమవారం ఏర్పాటు చేసిన జయహో బీసీ కార్యక్రమానికి వేలాదిగా టీడీపీ శ్రేణులు తరలివచ్చారు. ముందుగా పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామ్ స్వయంగా బైక్ ఎక్కి అందర్నీ ఉత్సాహపరిచారు. అంబేద్కర్, వాల్మీకి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో జరిగింది. కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, హిందూపురంకి చెందిన అంబికా లక్ష్మీనారాయణ ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. జయహో బీసీ సభావేదిక మీద ముదిగుబ్బ మండలం బి.కొట్టాల గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు మురళీ యాదవ్ తో పాటు 20కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సభా వేదికగానే ధర్మవరం నియోజకవర్గ యాదవ సాధికార కమిటీని శ్రీరామ్ ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీనివాసులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మద్దన్నగారిపల్లికి చెందిన సూర్యప్రకాష్ యాదవ్ ని నియమించారు. ఇతర కమిటీ సభ్యుల పేర్లు కూడా చదివి వినిపించారు.

**అందరి లెక్కలు తేలుస్తా.. పరిటాల శ్రీరామ్**

ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ధర్మవరం నియోజకవర్గంలో ఒక వింత పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ ఎవరికైనా డబ్బు ఉందనో, ఆస్తి ఉందనో చెప్పుకోవడానికి భయపడాలి లేదా మంచి వాహనాల్లో తిరగాలంటే భయపడాలని శ్రీరామ్ అన్నారు. బీసీ కులాలకు చెందిన వారు నియోజకవర్గంలో టీడీపీ జెండా పట్టాలంటే భయపడాలి.. మాట్లాడాలంటే భయపడే పరిస్థితి ఉందన్నారు. ఇన్ని రోజులు ఎమ్మెల్యేకి భయపడి మౌనంగా ఉన్నారు. ఇప్పుడైనా ధైర్యంగా ముందుకు రావాలని శ్రీరామ్ పిలుపు నిచ్చారు. గతంలో దారి దోపిడీలు లాంటివి ఉండేవని.. కానీ ఇప్పుడు ఎమ్మెల్యే కార్పొరేట్ దోపిడీకి తెరలేపారన్నారు.

ఆ దోపిడీ ద్వారలు రెవెన్యూ ఆఫీసుల్లోనూ, రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని గేట్ల వద్ద ఉంటాయన్నారు. వారు సాగించిన దోపిడీలకు బలైంది ఎక్కువ మంది బీసీలేనని గుర్తు చేశారు. ఇలా భయపెట్టి, దాడులు చేస్తూ పాలన సాగించే వారి లెక్క తేలుస్తానని నారా లోకేష్ చెప్పారని గుర్తు చేశారు. లోకేష్ రాష్ట్రంలో ఉన్న వారి లెక్కలు తేలిస్తే.. శ్రీరామ్ ధర్మవరం నియోజకవర్గంలో పెత్తందారీగా మారిన వారి లెక్క తేలుస్తాడన్నారు. ఎన్నికలకు ఎన్నో రోజులు లేవని.. భయపెట్టి పాలన సాగించే కాలం పోయిందని శ్రీరామ్ అన్నారు. నాయకులు, కార్యకర్తల్లో కొందరు ప్రదర్శిస్తున్న అహం గురించి శ్రీరామ్ రామాయణంలో ఒక సన్నివేశం గురించి చెబుతూ అందర్నీ ఆకట్టుకున్నారు. లక్ష్యం మన కళ్ల ముందు ఉన్నప్పుడు ఎవరైనా సరే అహాన్ని పంతాలను, పట్టింపులను వీడాలన్నారు. ఇప్పుడు ప్రజలు తమ కోపాన్ని.. ఎన్నికల రోజు ఈవీఎంల ద్వారా చూపిస్తారని శ్రీరామ్ అన్నారు. అప్పటి వరకు మనమంతా సమిష్టిగా కష్టపడుదామని పిలుపునిచ్చారు...

**బీసీలు అనుకుంటే జిల్లాలో అన్ని స్థానాలు టీడీపీవే.. కందికుంట**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బీసీలు అత్యధిక సంఖ్య లో ఉన్నారని.. వారు అనుకుంటే ఇక్కడ అన్ని స్థానాలు గెలవచ్చని.. కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ అన్నారు. సీఎం జగన్ నాకు 50శాతం ఓట్లు వచ్చాయని, 151సీట్లు వచ్చాయని గర్వంతో ఇన్ని రోజులు పాలన సాగించారని.. ఆయన గర్వాన్ని దించాలంటే అది బీసీలతోనే సాధ్యమన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ బీసీలకు ధైర్యం నింపి చట్టసభలకు పంపిస్తే.. ఈసారి అదే బీసీలు భయంతో బ్రతకాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం ఉన్న బీసీ కార్పొరేషన్లకు అధికారం, నిధులు, విధులు నేతిబీరకాయలో నెయ్యిలా మారాయన్నారు. ముఖ్యంగా ధర్మవరం నియోజకవ ర్గంలో అధికార పార్టీ దోపిడీ ప్రభుత్వ కార్యాలయాల సాక్షిగా కనిపి స్తుందన్నారు. టీడీపీ హయాంలో పేదలకు పట్టాలిస్తే.. అది వైసీపీ నాయకులు లాగేసుకున్నారన్నారు. ఇలాం టి అరాచకాలకు చరమగీతం పాడాలంటే బీసీలు ధైర్యంగా ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ 80రోజులు రోజుకు గంట పని చేస్తే చాలన్నారు. ఆ గంట సేపు టీడీపీ చేసిన మంచి, చేయబోయే కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. బీసీల రక్షణ కోసం చట్టం తెస్తానని చెప్పిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని కందికుంట అన్నారు.

**ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ గెలుపు ఖాయం.. తిప్పేస్వామి**

పరిటాల కుటుంబం అంటే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల వారికి అభిమానం అని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి అన్నారు. బడుగు, బలహీన వర్గాలు అత్యంత ఇష్టపడే కుటుంబం పరిటాల కుటుంబం అన్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన శ్రీరామ్ కు వస్తున్న స్పందన చూస్తుంటే ఆశ్చర్యం వేసిందన్నారు. అయోధ్యలో శ్రీరామునికి ప్రాణప్రతిష్ట జరుగుతుంటే.. ముదిగబ్బలో ఈ శ్రీరామ్ కి పట్టాభిషేకం అన్నట్టుగా జనం తరలివ చ్చారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ధర్మవరంలో న్యాయం జరగాలంటే.. శ్రీరామ్‌ను గెలిపించు కోవాలన్నారు. సీఎం జగన్ ఏమి ఉద్ధరించాడని ఉరవ కొండకు వస్తున్నాడో చెప్పాలన్నారు.

## భూపేష్ ఆధ్వర్యంలో 'జయహో బీసీ' కార్యక్రమం

**జమ్మలమడుగు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'జయహో బీసీ' క్షేత్రస్థాయిలో బీసీల సమస్యలు గుర్తించి వారి నుండే నాయకుల్ని వెలికి తీసే కార్యక్ర మాన్ని జమ్మలమడుగు నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పుట్టుకనే బడుగు బలహీన వర్గాలనుంచి పుట్టిందని తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకుడు కీర్తిశేషులు శ్రీ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు బీసీలకు తగిన ప్రాముఖ్యత కల్పిస్తూ బీసీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీని ఇప్పుడు ఉన్న ఈ సైకో జగన్ ప్రభుత్వం బీసీలకు ఏ ఒక్క మేలు చేయకపోగా బీసీలను పట్టించుకున్నా పాపాన పోలేదు ఈ సైకో జగన్ ప్రభుత్వం అందుకనే బీసీలు అంతా ఏకమై మరల చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని రాష్ట్రంలో బీసీలు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన



కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొండయ్య , రాష్ట్ర లిగిల్ సెల్ కార్యదర్శి సూర్య పెద్దిరాజు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల కొండయ్య జమ్మలమడుగు నియోజవర్గం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నాగార్జున, జమ్మలమడుగు మండలం పరిధిలోని టీడీపీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి శూన్యం: జితేంద్ర గౌడ్

**గుంతకల్లు (చైతన్యరథం):** జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏపీలో బటన్ నొక్కడం తప్ప.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పామిడి మండలం రామగిరి గ్రామం నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్, యువ నాయకులు ధర్మ తేజ్ గౌడ్, రామ్ తేజ్ గౌడ్ టీడీపీ, జనసేన నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు మరియు వైసీపీ ప్రభుత్వం అరాచకపాలన ప్రజలకు వివరించడం జరిగింది... ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు నోటికి వచ్చినట్లు హామీలు ఇచ్చి మాట తప్పడని,కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రైతుకు 13,500 ఇస్తానని మాట తప్పి 6500 ఇస్తున్నాడని విమర్శించాడు. అమ్మ ఒడి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తానని ఒకరికి చేతులు దులుపుకున్నడన్నాడు,45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పింఛన్ అందిస్తానని మాట తప్పిన జగన్ రెడ్డి అనేక షరతులు పెడుతూ సంక్షేమ పథకాలు కొందరికే ఇస్తున్నాడన్నారు. నిత్యవసర సరుకులు కరెంటు,ఆర్టీసీ చార్జీలు,చెత్త పన్ను వివిధ రకాల వాటిపై రేట్లు పెంచేసి ప్రజలను నడ్డివిరుస్తున్నాడని మండిపడ్డారు. అప్పులు తెచ్చి అర కోరగా బటన్ నొక్కడం తప్ప రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దురదృష్టకరమని మండిపడ్డారు. త్వరలో జరిగే ఎన్నికల్లో జగన్ రెడ్డి ఇంటికి పంపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పామిడి,గుంతకల్లు టీడీపీ,జనసేన పార్టీ పట్టణ,మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉదాత్త ఆశయం మాది ఉత్తుత్తి ప్రేమ జగన్ రెడ్డిది : కాలవ



**రాయదుర్గం (చైతన్యరథం):** వెనుబడిన తరగతులకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఆశయంతో ప్రత్యేకంగా అశ్రమ పాఠశాలను ప్రారంభించామని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా డీ. హీరెహల్ మండల కేంద్రంలో టిడిపి హయాంలో మంజూరు చేసిన బాలికల ఆశ్రమ పాఠశాల దుస్థితిపై సోమవారం 41వ సేల్ఫీ వీడియోను విడుదల చేశారు. మారుమూల ప్రాంతాలైన గుమ్మఘట్ట, డీ.హిరెహాల్ మండలాల్లో బాలికల మెరుగైన విద్యార్జన కోసం తాము అశ్రమ పాఠశాలను ప్రారంభించామని తెలిపారు. వెనుకబడిన సంక్షేమ శాఖ మంత్రి శంకర నారాయణ ఉన్నప్పుడు హీరెహల్ బాలికల పాఠశాలను పెనుకొండకు తరలించాలని ఉత్తర్వులు కూడా తీసుకురావడాన్ని తాను గతంలో వ్యతిరేకించానన్నారు. జిల్లా కలెక్టరు, ప్రిన్సిపల్ సెక్రటరీలకు లేఖలు రాసి ఉత్తర్వులను రద్దు చేయించుకున్నామన్నారు. బీసీ వర్గాల్లో నిరుపేద బాలికలకు మంచి విద్యను అందించేందుకు చంద్రబాబు ప్రభుత్వం అప్పట్లో ప్రత్యేక శ్రద్ధ చూపిందన్నారు. అందువల్లే తాను రాయదుర్గం నియోజక వర్గానికి రెండు బాలికల ఆశ్రమ పాఠశాలలను తీసుకు రాగలిగా నన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ అశ్రమ పాఠశాలకు స్థలాన్ని సేకరించి, సొంత భవనాన్ని నిర్మించాలన్న ధ్యాస లేకపోవడం దురదృష్టకరమన్నారు. సుదూరు ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడం కోసం వస్తున్న బాలికలకు మంచి వసతులను కల్పించలేని దయనీయ స్థితిలో జగన్ సర్కారు ఉందన్నారు. ఫలితంగా అరకొర వసతుల మధ్య బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలివాక మెరుగైన వసతులతో బాలికల ఆశ్రమ పాఠశాలను నిర్మిస్తానని కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

# కావ్యకు.. ఆ డేట్ కీలకం



[illegible]

## స్టార్ హీరోతో 'జై హనుమాన్'

[illegible]



# ఎక్కడి 'వ్యూహం' అక్కడే!

### సెన్సార్ సర్టిఫికెట్‌పై సస్పెన్షన్ పొడిగింపు

[illegible]

# అది.. మన అడ్డా

### ఉప్పల్ గడ్డపై తొలి మ్యాచ్



[illegible]

### అదే.. ఇంగ్లాండ్ కొంపముంచేనా?

[illegible]

#### ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్.. తొలి రెండు మ్యాచ్‌లకు...

# కోహ్లీ దూరం




[illegible]


సర్కారుతో ఢీ అంటే ఢీ
అంటున్న అంగన్వాడీలు
డిమాండ్ల సాధనకోసం చలో విజయవాడ
కట్టడి చేసేందుకు జగన్ సర్కార్ దుర్మార్గ చర్యలు
అంగన్వాడీలపై ముందస్తు కేసులు, అరెస్టులు
సంకెళ్లు అడ్డుకోలేవ్ అంటున్న కార్యకర్తలు
#JusticeForAnganwadis